www.republichindustan.in
RNI REG.NO. TELTEL/2021/83468

# రిపబ్లిక్ హిందుస్థాన్

తెలుగు దినపత్రిక




సంపుటి: 2 సంచిక: 80 | శనివారం 18 జూలై 2026 | ఆదిలాబాద్ | హైదరాబాద్ | ఎడిటర్ : రాటోడ్ రాజు | పేజీలు : 4 | వెల: రూ.2.00



## హైడ్రోజన్ రైలును ప్రారంభించిన ప్రధాని మోదీ

**ఛండీఘడ్, జూలై 17:** భారత్‌లో తొలి పర్యావరణహిత హైడ్రోజన్ రైలును ప్రధాని నరేంద్ర మోదీ ప్రారంభించారు. స్వదేశీ పరిజ్ఞానంతో రూపొందిన ఈ 10 కోచ్‌ల రైలు నీటి ఆవిరిని మాత్రమే విడుదల చేస్తూ కాలుష్య రహితంగా ప్రయాణిస్తుంది. ఈ తొలి హైడ్రోజన్ రైలు హరియాణాలోని జింద్- సోనిపత్ మధ్య సేవలు అందిస్తుంది.భారత రైల్వే చరిత్రలో సరికొత్త విప్లవానికి నాంది పలికారు. దేశంలోనే మొట్టమొదటి హైడ్రోజన్ ఇంధన రైలు పట్టాలెక్కింది. హరియాణాలోని జింద్ రైల్వే స్టేషన్‌లో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఈ రైలును లాంఛనంగా ప్రారంభించారు. రైల్వే రంగంలో పర్యావరణహిత విధానాలకు పెద్దపీట

### అమెరికా దాడులతో విద్యుత్ సంక్షోభం..

## ప్రజలకు ఇరాన్ ప్రభుత్వం కీలక సూచన

**విద్యుత్ మౌలిక సదుపాయాలపై దాడులు జరిగాయని తొలిసారి అంగీకరించిన ఇరాన్ అమెరికా వైమానిక దాడుల నేపథ్యంలో ప్రకటన తీవ్రమైన వేడి కారణంగా విద్యుత్ వాడకాన్ని తగ్గించాలని ప్రజలకు విజ్ఞప్తి హర్మూజ్ జలసంధిపై ఉద్రిక్తతల మధ్య కొనసాగుతున్న అమెరికా దాడులు**



అమెరికాతో ఉద్రిక్తతలు కొనసాగుతున్న నేపథ్యంలో, తమ దేశ విద్యుత్ మౌలిక సదుపాయాలపై దాడులు జరుగుతున్నట్లు ఇరాన్ తొలిసారిగా అంగీకరించింది. మరోవైపు, దేశంలోని దక్షిణ ప్రావిన్సులలో తీవ్రమైన వేడిగాలులు వీస్తుండటంతో విద్యుత్ వినియోగాన్ని తగ్గించాలని ప్రజలకు విజ్ఞప్తి చేసింది. ఈ మేరకు ఇరాన్ విద్యుత్ మంత్రిత్వ శాఖ శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేసింది. దాడుల తీవ్రత అధికంగా ఉన్న దక్షిణ ప్రాంతాల్లో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఇరాన్‌ప్రభుత్వం సూచించింది. ఆయా ప్రాంతాల్లో ఉష్ణోగ్రతలు

## మోడీ పాలనతో సంక్షోభంలో దేశం

**అఖిల భారత కిసాన్ సభ ప్రధాన కార్యదర్శి విజ్జు కృష్ణన్**




**నల్లగొండ, జూలై17:** ప్రధాని నరేంద్ర మోదీ ప్రభుత్వం పాలనలో దేశంలో సంక్షోభం ఏర్పడిందని అఖిల భారత కిసాన్ సభ ప్రధాన కార్యదర్శి విజ్జు కృష్ణన్ అన్నారు. శుక్రవారం నల్లగొండ పట్టణంలోని ఏచూరి గాం-డంన్ లో నిర్వహించిన అఖిల భారత కిసాన్ సభ 36వ మహాసభసన్నాహక సమావేశంలో ఆయన పాల్గొన్నారు. అనంతరం నిర్వహించిన విలేకరుల సమావేశంలో విజ్జు కృష్ణన్ మాట్లాడారు. 36వ అఖిల భారత కిసాన్ సభ మహాసభలు నవంబర్ 18 నుండి 24వ తేదీ వరకు నల్లగొండ పట్టణంలో నిర్వహించబోతున్నట్లు తెలిపారు. మోదీ ప్రభుత్వంలో సంక్షోభం కారణంగా 5 లక్షల మందికి పైగా రైతులు, వలస కార్మికులు, వ్యవసాయ కార్మికులు, ఆదివాసి రైతులు, మహిళా రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారన్నారు.అదే బీజేపీ 12 సంవత్సరాల పాలనలో 10 లక్షల మంది ఆత్మహత్యలు చేసుకున్నారని విచారం వ్యక్తం చేశారు. 2020 కరోనా సమయంలో లాక్ డౌన్ పెట్టి మూడు నల్ల చట్టాలని తీసుకొచ్చారని తెలిపారు. ఢిల్లీలో సంవత్సరం పైగా జరిగిన రైతు ఉద్యమం ఫలితంగా ఈ చట్టాలను వెనక్కి తీసుకున్నారు. బీహార్ ఎన్నికల తర్వాత మళ్లీ ఈ నల్ల చట్టాలను దొడ్డి దారిన తీసుకొచ్చే ప్రయత్నం కేంద్ర ప్రభుత్వం చేస్తుందని విమర్శించారు. ఈ కేంద్ర ప్రభుత్వ ప్రయత్నాన్ని అడ్డుకునేందుకు జూలై 29న ఢిల్లీలో సంయుక్త కిసాన్ సభ ట్రేడ్ యూనియన్లు వ్యవసాయ కార్మిక సంఘాలు కలిసి సదస్సు నిర్వహించనున్నాయని తెలిపారు. కేంద్ర




## ఒక సంకల్పం ఒక సేవా యజ్ఞం

**ప్లాస్టిక్ రహిత హుస్నాబాద్ స్టీల్ బ్యాంక్ ఏడాది విజయగాథ**

**హుస్నాబాద్ 17:** ప్రజల భాగస్వామ్యంతో వచ్చని హుస్నాబాద్ దిశగా అడుగులు పడుతున్న స్టీల్ బ్యాంక్ కార్యక్రమానికి ఏడాది పూర్తి మంత్రి పొన్నం ప్రభాకర్.పర్యావరణ పరిరక్షణ, ప్రజారోగ్యం, ప్లాస్టిక్ రహిత గ్రామాలు అనే మూడు ప్రధాన లక్ష్యాలతో ప్రారంభించిన "స్టీల్ బ్యాంక్" కార్యక్రమం విజయవంతంగా ఒక సంవత్సరం పూర్తి చేసుకుందని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. ప్లాస్టిక్ రహిత హుస్నాబాద్ లక్ష్యంతో ప్రారంభమైన ఈ వినూత్న కార్యక్రమం నేడు ప్రజా ఉద్యమంగా రూపుదిద్దు కోవడం ఆనందదాయకమని మంత్రి పేర్కొన్నారు.స్వర్గీయ పొన్నం సత్తయ్య సేవా స్ఫూర్తిని కొనసాగిస్తూ, ఆయన జ్ఞాపకార్థం



## మల్లన్నసాగర్ హైదరాబాద్ కు మంచినీరు

**మెట్రోపాలిటన్ వాటర్ సప్లై అండ్ సీవరేజ్ బోర్డు నిర్ణయం**

**హైదరాబాద్,జూలై17:** హైదరాబాద్ నగర తాగునీటి అవస రాలను దృష్టిలో ఉంచుకుని మల్లన్న సాగర్ జలాశయం నుంచి రోజుకు అదనంగా 25,30 25 గ్యాలన్ల (ఎంజీడీలు) నీటిని తరలిం చాలని హైదరాబాద్ మెట్రోపాలిటన్ వాటర్ సప్లై అండ్ సీవరేజ్ బోర్డు నిర్ణయించింది.సింగూర్, మంజీర జలాశయాల్లో నీటి నిల్వలు వేగంగా తగ్గుతున్న నేపథ్యంలో ఈ చర్యలు చేపడుతోంది. మిషన్ భగీరథ పైప్లైన్ ద్వారా మల్లన్నసాగర్ నీటిని హైదరాబాద్కు మళ్లించేందుకు సుమారు 4 కిలోమీటర్ల కొత్త పైపైన్ నిర్మాణానికి అవసరమైన అనుమతులు లభించాయి. ఈ పనులను 50 నుంచి 60 రోజుల్లో పూర్తి చేయాలని అధికారులు లక్ష్యంగా నిర్దేశిరచారు. వర్షాభావ పరిస్థితులు కొనసాగినా నగరంలో తాగునీటి కొరత ఏర్పడకుండా ప్రత్యామ్నాయ జల వనరులను వినియోగించేందుకు జలమండలి కార్యాచరణ చేపట్టింది. అలాగే నగరానికి అందుబాటులో ఉన్న నీటి నిల్వలు, రోజువారీ అవసరాలు, భవిష్యత్ డిమాండ్పై సమగ్ర అంచనా వేయాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.




## అభివృద్ధి కోసం నిధులిస్తే జీతాలకు, కరెంట్ బిల్లులకు మళ్లిస్తారా

**కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్**

**రాజన్న సిరిసిల్ల 17:** సిరిసిల్లలో రూ.105 కోట్లతో కార్గిల్ చెరువు పునరుద్దరణ పనులకు కేంద్ర మంత్రి శంకుస్థాపనజిల్లా కలెక్టర్, ఎస్పీసహా ఉన్నతాధికారుల హాజరు.కేంద్రంలోని మోదీ ప్రభుత్వం గ్రామాల్లో అభివృద్ధి పనుల కోసం విడుదల చేస్తున్న 15వ ఆర్థిక సంఘం నిధులను కరెంట్ బిల్లులు, సిబ్బంది జీతభత్యాలకు మళ్లించడం దుర్మార్గమని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ విషయంలో సర్పంచులను బెదిరించి, ఒత్తిడి తెస్తోందన్నారు. అభివృద్ధి పనులకు కేటాయించిన నిధులను కరెంట్ బిల్లులు, జీతాలకు ఎట్లా మళ్లిస్తారు ఇది నిబంధనలకు విరుద్ధం. రాష్ట్ర ప్రభుత్వం తీరు మార్చుకోకపోతే కేంద్రానికి లేఖ రాయాల్సి ఉంటుంది. అవసరమైతే ఆర్థిక సంఘం నిధులు నేరుగా గ్రామ పంచాయతీ ఖాతాల్లో జమ చేసే అంశాన్ని కూడా పరిశీలిస్తాం




## ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లకు శుభవార్త

**నగదురహిత వైద్య సేవలకు శ్రీకారం**

**ఇచ్చిన హామీ మేరకం పథకం ప్రారంభం**

**హైదరాబాద్,జూలై 17:** తెలంగాణ ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లకు కాంగ్రెస్ ప్రభుత్వం శుభవార్త చెప్పింది. ఎంతో కాలంగా ఎదురుచూస్తున్న నగదు రహిత వైద్య సేవల పథకాన్ని ప్రారంభించింది. దీనిని తెలంగాణ ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా పోర్టల్, డిజిటల్ హెల్త్ కార్డులు, ట్రస్ట్ డీడ్ను మంత్రులు ఆవిష్కరించారు. ఈ పథకం ద్వారా మొత్తం 17.88 లక్షల మందికి ఆరోగ్య భద్రత లభించనుంది. రాష్ట్రవ్యాప్తంగా 886 ప్రైవేట్, 114 ప్రభుత్వ ఆస్పత్రుల్లో లబ్దిదారులకి నగదు రహిత చికిత్స పొందే అవకాశం కల్పించారు. అపోలో, యశోద, కిమ్స్, మెడికవర్, కేర్, కామినేని, కాంటినెంటల్, స్టార్, బసవతారకం వంటి కార్పొరేట్ ఆస్పత్రుల్లోనూ సేవలు పొందొచ్చు. మొత్తం 1,816 వైద్య, శస్త్రచికిత్స ప్యాకేజీలను ఈ పథకం ద్వారా అమలు చేయనున్నారు. ప్రీ-ఆథరైజేషన్ నుంచి -లకెయిమ్ సెటిల్మెంట్ వరకు ప్రక్రియ మొత్తం పూర్తిగా డిజిటల్ విధానంలో కొనసాగనుంది. ఉద్యోగులు, పెన్షనర్ల భాగస్వామ్యంతో ఇఊఅం ట్రస్ట్ ద్వారా దీన్ని అమలు చేయనున్నారు. ఉ

## బీఆర్ఎస్ 'యువ సంగ్రామ సభ'కు షరతులతో హైకోర్టు గ్రీన్ సిగ్నల్




**రేపటి బీఆర్ఎస్ 'యువ సంగ్రామ సభ'కు హైకోర్టు అనుమతి**

**శనివారం సరూర్ నగర్ స్టేడియంలో భారీ బహిరంగ సభ**

**పోలీసులు అనుమతి నిరాకరించడంతో కోర్టును ఆశ్రయించిన బీఆర్ఎస్**

**శాంతిభద్రతలకు విఘాతం కలిగించకుండా నిర్వహించు కోవాలని స్పష్టమైన షరతులు**

**ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించనున్న కేటీఆర్**

భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) శనివారం హైదరాబాదలో నిర్వహించ తలపెట్టిన 'యువ సంగ్రామ సభకు తెలంగాణ హైకోర్టు షరతులతో కూడిన అనుమతి మంజూరు చేసింది. సరూర్ నగర్ స్టేడియంలో జరగనున్న ఈ సభకు పోలీసులు అనుమతి నిరాకరించడంతో, వీఆర్ఎస్ శుక్రవారం హైకోర్టును ఆశ్రయించింది. లంచ్ మోషన్ పిటిషన్ పై విచారణ దేపట్టిన న్యాయస్థానం, శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా సభ నిర్వహించాలని స్పష్టం చేస్తూ అనుమతించింది. ఎన్నికల యువతకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని ఆరోపిస్తూ వీఆర్ఎస్ ఈ సభను నిర్వహిస్తోంది. ముఖ్యంగా ప్రియాంక గాంధీ ప్రకటించిన 'యూత్ డిక్లరేషన్' అమలు, నిరుద్యోగ సమస్య, ప్రభుత్వ ఉద్యోగాల భర్తీలో జాప్యం వంటి అంశాలను ఈ సభ ద్వారా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని పార్టీ లక్ష్యంగా పెట్టుకుంది. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఈ సభలో ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగిం చనున్నారు. కోర్టులో విచారణ

# అభివృద్ధి కోసం నిధులిస్తే జీతాలకు,కరెంట్ బిల్లులకు మళ్లిస్తారా

మొదటిపేజీ తరువాయి...

అని చెప్పారు. గ్రామ పంచాయతీల కరెంట్ బిల్లులు, సిబ్బంది జీత భత్యాలకు కూడా నిధులివ్వలేని దుస్థితిలో రాష్ట్ర ప్రభుత్వం ఉందా అని మండిపడ్డారు. సిరిసిల్ల జిల్లా పర్యటనలో భాగంగా కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ సిరిసిల్ల పట్టణంలో పర్యటించారు. జిల్లా కలెక్టర్ గరీమా అగర్వాల్, ఎస్పీ మహేశ్ బి.గీతే, పలువురు ఉన్నతాధికారులు మంత్రికి స్వాగతం పలికారు. ఆయా అధికారులతోపాటు బీజేపీ జిల్లా అధ్యక్షుడు రెడ్డబోయిన గోపీ, స్థానిక బీజేపీ నేతలతో కలిసి అమ్రుత్ 2 స్కీం కింద రూ.105 కోట్ల నిధుల అంచనా వ్యయంతో చేపట్టిన కార్గిల్ చెరువు పునరుద్దరణ, సుందరీకరణ పనులకు శంకుస్థాపన చేశారు. పక్కనే ఉన్న కార్గిల్ యుద్ధ శకటాన్ని సందర్శించారు. కార్గిల్ యుద్దంలో వీర మరణం పొందిన జవాన్లకు నివాళులు అర్పించారు. జై జవాన్, జై కిసాన్ అంటూ నినదించారు. అనంతరం మీడియాతో మాట్లాడారు. ఏమన్నారంటే:అమ్రుత్ 2 స్కీం కింద రూ.1.32 కోట్లతో కార్గిల్ చెరువు పునరుద్దరణ, సుందరీకరణ పనులు చేపట్టి ఈ చెరువును సుందరంగా తీర్చిదిద్దుతాం. మురుగునీరు రాకుండా ప్రత్యేకంగా చర్యలు తీసుకుంటాం. దీంతోపాటు సిరిసిల్ల పట్టణ ప్రజలకు అహ్లాదకరమైన వాతావరణంలో ఈ చెరువును సందర్శించేలా పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దుతాం. నిర్ణీత



గడువులోగా నాణ్యతతో పనులు పూర్తి చేయాలని కోరుతున్నాం. లేనిపక్షంలో చర్యలు తప్పవని చెప్పాం. అమ్రుత్ కింద కేంద్రం పెద్ద ఎత్తున నిధులిస్తున్నా గడువులోగా పనులు చేయడం లేదు. దీనివల్ల నిధులు వెనక్కు వెళ్లే ప్రమాదముంది. ఇదే విషయాన్ని కాంట్రాక్టర్ కు చెప్పిన. ఏదో ఒక రాజకీయ నాయకుడిని పట్టుకోవడం, రాష్ట్రమంతా కాంట్రాక్ట్ పని తీసుకోవడం, సరిగా పనులు చేయకుండా నాణ్యత లేకుండా ఇబ్బంది పెట్టడం కొంతమందికి అలవాటుగా మారింది. ఎక్కడా పూర్తి స్థాయిలో పనులు చేయడం లేదు. ఇతర కాంట్రాక్టర్లకు అవకాశం ఇవ్వకుండా సిండికేట్ లా మారి ఇబ్బందులు పెడుతున్నారు ఇకపై అట్లా జరగకుండా చూస్తున్నాం.

# వేగవంతంగా ఫోర్‌లైన్ రోడ్డు నిర్మాణ పనులు చేపట్టాలి

**కరీంనగర్ 17:** జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కొత్తపల్లి నుంచి హుస్నాబాద్ వరకు ఫోర్‌లైన్ రహదారి నిర్మాణ పనులను వేగవంతం చేయడంతో పాటు ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా అధికారులను ఆదేశించారు.శుక్రవారం తిమ్మాపూర్ మండలం కొత్తపల్లి, చిగురుమామిడి మండల కేంద్రం, ముల్కనూరు గ్రామాల్లో కలెక్టర్ క్షేత్రస్థాయిలో పర్యటించి ఫోర్‌లైన్ రహదారికి సంబంధించిన భూసర్వే, అలైన్‌మెంట్ పనులను పరిశీలించారు. ఫేజ్-1 కింద కొత్తపల్లి నుంచి సుందరగిరి వరకు చేపట్టనున్న రహదారి నిర్మాణ పనులను వేగవంతం చేయాలని అధికారులకు సూచించారు. రోడ్డు నిర్మాణంలో భాగంగా ఎక్కడైనా నివాస గృహాలకు ఇబ్బందులు ఎదురయ్యే అవకాశం ఉందా, ప్రత్యామ్నాయంగా బైపాస్ మార్గాల ఏర్పాటు సాధ్యమా అనే అంశాలపై సమగ్రంగా అధ్యయనం చేయాలని కలెక్టర్ ఆదేశించారు. అవసరమైతే గ్రామసభలు నిర్వహించి స్థానిక ప్రజల అభిప్రాయాలు సేకరించి, అందుకు అనుగుణంగా నిర్ణయాలు తీసుకోవాలని సూచించారు. ప్రజా ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని రహదారి పనులు చేపట్టాలని, భూసర్వే పనులను

**జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా**



త్వరితగతిన పూర్తి చేసి నిర్మాణ ప్రక్రియను ముందుకు తీసుకెళ్లాలని అధికారులకు ఆదేశించారు. అభివృద్ధి పనులు చేపడుతూనే ప్రజల ఇళ్లకు, జీవన విధానానికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రత్యేక శ్రద్ధ వహించాలని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ రెవెన్యూ శ్రీనివాస్ రెడ్డి, ఆర్డీఓ షర్మిల, తిమ్మాపూర్, చిగురుమామిడి తహసీల్దార్లు శ్రీనివాస్ రెడ్డి, కనకయ్య, ఆర్ అండ్ బి డీఈ కిరణ్, ఏఈ సురేష్‌తో పాటు సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ఒక సంకల్పం ఒక సేవా యజ్ఞం

మొదటిపేజీ తరువాయి...

పొన్నం సత్తయ్య చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో, స్వంత నిధులతో ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు మంత్రి తెలిపారు. తెలంగాణ గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ చేతుల మీదుగా గత సంవత్సరం జూలై 17 ప్రారంభమైన ఈ కార్యక్రమం నేడు గ్రామాల్లో పర్యావరణ చైతన్యానికి ప్రతీకగా నిలిచిందన్నారు.ప్లాస్టిక్ వినియోగాన్ని కేవలం నిషేధించడం కాకుండా, దానికి శాశ్వత ప్రత్యామ్నాయాన్ని అందించాలనే ఆలోచనతో గ్రామ మహిళా సంఘాల ద్వారా స్టీల్ బ్యాంకులను ఏర్పాటు చేశామని మంత్రి వివరించారు. హుస్నాబాద్ నియోజకవర్గంలోని అన్ని మండలాల్లోని 276 గ్రామ మహిళా సమైక్య సంఘాలకు మొత్తం 276 స్టీల్ బ్యాంక్ సెట్లను పూర్తిగా ఉచితంగా అందించామని తెలిపారు. ఒక్కో సెట్‌లో 13 రకాల స్టీల్ పాత్రలు ఉండేలా, 300, 400, 500 పాత్రల సామర్థ్యంతో గ్రామాల అవసరాలకు అనుగుణంగా పంపిణీ చేసినట్లు చెప్పారు. ఈ కార్యక్రమం ద్వారా 7,376 స్వయం సహాయక సంఘాలకు చెందిన 80,633 మంది మహిళా సభ్యులు ప్రత్యక్షంగా లబ్ధి పొందుతున్నారని తెలిపారు. ఈ మహత్తర కార్యక్రమం కోసం రూ.2.54 కోట్లకు పైగా స్వంత నిధులను వెచ్చించడం సేవా దృక్పథానికి నిదర్శనమన్నారు.గ్రామాల్లో జరిగే వివాహాలు, శుభకార్యాలు, అన్నదానాలు, గ్రామసభలు వంటి కార్యక్రమాల్లో ప్లాస్టిక్ పాత్రలకు బదులుగా స్టీల్ పాత్రల వినియోగం విస్తృతంగా పెరిగిందని మంత్రి తెలిపారు. దీంతో ప్లాస్టిక్ వ్యర్థాలు గణనీయంగా తగ్గి గ్రామాలు మరింత పరిశుభ్రంగా మారాయని పేర్కొన్నారు.

# అమెరికా దాడులతో విద్యుత్ సంక్షోభం.. ప్రజలకు ఇరాన్ ప్రభుత్వం కీలక సూచన

మొదటిపేజీ తరువాయి

గరిష్ఠ స్థాయికి చేరడం, మరోవైపు విద్యుత్ వ్యవస్థలే లక్ష్యంగా దాడులు జరుగుతుండటంతో ప్రజలు సాధ్యమైనంత వరకు విద్యుత్ ఆదా చేయాలని కోరింది. హర్మూజ్ జలసంధిపై ఆధిపత్యం కోసం అమెరికా, ఇరాన్ మధ్య వివాదం ముదురుతున్న తరుణంలో, ఇరాన్లోని పలు లక్ష్యాలపై అమెరికా వైమానిక దాడులను కొనసాగిస్తోంది.గతంలో ఇరాన్లోని వంతెనలు, విద్యుత్ ప్లాంట్లపై దాడులు చేస్తామని అమెరికా హెచ్చరించిన విషయం తెలిసిందే. తాజాగా ఇరాన్ లోని పలు లక్ష్యాలను ఛేదించినట్లు యూఎస్ సెంట్రల్ కమాండ్ ప్రకటించింది. ఈ పరిణామాల నేపథ్యంలో ఇరాన్ ఇంధన మంత్రిత్వ శాఖ చేసిన ప్రకటన ప్రాధాన్యం సంతరించుకుంది. అయితే, ఈ దాడుల్లో విద్యుత్ ప్లాంట్లు, ట్రాన్స్ మిషన్ లైన్లు లేదా ఇతర వ్యవస్థలు ఎంతవరకు దెబ్బతిన్నాయనే వివరాలను మాత్రం ప్రభుత్వం వెల్లడించలేదు. గత కొన్ని నెలలుగాకొనసాగుతున్న దాడుల వల్ల విద్యుత్ నెట్వర్క్‌ని దాదాపు 2,000కు పైగా ప్రాంతాల్లో నష్టం వాటిల్లిందని. వేల మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తికి అంతరాయం ఏర్పడిందని అధికారులు వెల్లడించారు. పాతబడిన వ్యవస్థలు, అంతర్జాతీయ ఆంక్షల కారణంగా ఆధునికీకరణకు నోచుకోకపోవడం, వేసవిలో పెరుగుతున్న డిమాండ్ వంటి కారణాలతో ఇరాన్ విద్యుత్ గ్రిడ్ ఇప్పటికే సంక్షోభంలో ఉంది. తాజా దాడులు ఈ పరిస్థితిని మరింత క్లిష్టతరం చేశాయి. ఈ దాడుల కారణంగా ఇప్పటివరకు 38మంది మరణించగా, 400 మందికి పైగా గాయపడ్డారని ఇరాన్ ఆరోగ్య మంత్రిత్వ శాఖ వెల్లడించింది. చబహార్ పోర్టు సమీపంలో కూడా ఆస్తి నష్టం జరిగినట్లు సమాచారం. ప్రస్తుతానికి దేశవ్యాప్తంగా అధికారికంగా విద్యుత్ కోతలు విధించనప్పటికీ, ముందుజాగ్రత్త చర్యగా దక్షిణ ప్రాంత ప్రజలు విద్యుత్ను పొదుపుగా వాడుకోవాలని ప్రభుత్వం సూచించింది.

# బీఆర్ఎస్ 'యువ సంగ్రామసభ'కు షరతులతో హైకోర్టు గ్రీన్ సిగ్నల్

సందర్భంగామొదటిపేజీ తరువాయి

ఇంటెలిజెన్స్ నివేదికల ప్రకారం శాంతిభద్రతల సమస్యలు తలెత్తవచ్చని, పార్కింగ్ సౌకర్యం కూడా సరిగా లేదని ప్రభుత్వ న్యాయవాది కోర్టుకు తెలిపారు. దీనిపై స్పందించిన న్యాయస్థానం, 17 కోజ 17 రోజుల క్రితమే దరఖాస్తు చేసుకున్నా ఎందుకు నిర్ణయం తీసుకోలేదని అధికారులను ప్రశ్నించింది. చివరకు, రోడ్లను దిగ్బంధించడం లేదా రెచ్చగొట్టే చర్యలకు పాల్పడకుండా సభను శాంతియుతంగా నిర్వహిం చాలని బీఆర్ఎస్కు స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది.

# ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లకు శుభవార్త

ద్యోగుల కంట్రిబ్యూషన్కు సమానంగా ప్రభుత్వం కూడా వాటా ఇవ్వనుంది. దీని అమలు కోసం రాష్ట్రంలో ప్రస్తుతం 12 వెల్నెస్ సెంటర్లు ఉండగా.. త్వరలో మరో 24 వెల్నెస్ సెంటర్లు ఏర్పాటు చేయనున్నారు. ఇకపై ప్రతి వెల్నెస్ సెంటర్ను ప్రభుత్వ జనరల్ ఆస్పత్రితో అనుసంధానం చేయనున్నారు. దీని ద్వారా నాణ్యమైన, పారదర్శక, సుస్థిర వైద్య సేవలను ఉద్యోగులు, పెన్షనర్లు, వారి కుటుంబ సభ్యులకు అందించే దిశగా తెలంగాణ ప్రభుత్వం కీలక అడుగు వేసినట్లైంది

# మోడీ పాలనతో సంక్షోభంలో దేశం

మొదటిపేజీ తరువాయి

ప్రభుత్వం అనుసరిస్తున్న ఆర్థిక సరళీకరణ విధానాలకు వ్యతిరేకంగా ఆగస్టు 10న అన్ని రాష్ట్రాల్లో కార్మిక కర్షక ఐక్యతతో పది లక్షల మందితో జైల్ బరో నిర్వహించనున్నామని పేర్కొన్నారు. కార్పొరేట్ వ్యవసాయానికి వ్యతిరేకంగా సాగిన ఉద్యమాలలో 736 మంది రైతులు చనిపోయారని తెలిపారు. అమెరికా, న్యూజిలాండ్, యూరోపియన్ దేశాల నుండి పత్తి, సోయాబీన్ ఇతర పంటల దిగుమతులపై సుంకాలను తగ్గించారని దీని కారణంగా దేశంలో తీవ్రమైన సంక్షోభం ఏర్పడనుందని ఆవేదన వ్యక్తం చేశారు. న్యూజిలాండ్ నుండి పాలు దిగుమతి చేసుకోనున్నారని, అప్పుడు దేశంలోని రైతుల పరిస్థితి ఏంటి అని ఆయన ప్రశ్నించారు. కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న విధానాలకు వ్యతిరేకంగా రైతులు కార్మికులు కర్షకులు పోరాడాలని పిలుపునిచ్చారు.అదే బీజేపీ 12 సంవత్సరాల పాలనలో 10 లక్షల మంది ఆత్మహత్యలు చేసుకున్నారని విచారం వ్యక్తం చేశారు. 2020 కరోనా సమయంలో లాక్ డౌన్ పెట్టి మూడు నల్ల చట్టాలని తీసుకొచ్చారని తెలిపారు. ఢిల్లీలో సంవత్సరం పైగా జరిగిన రైతు ఉద్యమం ఫలితంగా ఈ చట్టాలను వెనక్కి తీసుకున్నారు. బీహార్ ఎన్నికల తర్వాత మళ్లీ ఈ నల్ల చట్టాలను దొడ్డి దారిన తీసుకొచ్చే ప్రయత్నం కేంద్ర ప్రభుత్వం చేస్తుందని విమర్శించారు. ఈ కేంద్ర ప్రభుత్వ ప్రయత్నాన్ని అడ్డుకునేందుకు జూలై 29న ఢిల్లీలో సంయుక్త కిసాన్ సభ ట్రేడ్ యూనియన్లు వ్యవసాయ కార్మిక సంఘాలు కలిసి సదస్సు నిర్వహించనున్నాయని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ఆర్థిక సరళీకరణ విధానాలకు వ్యతిరేకంగా ఆగస్టు 10న అన్ని రాష్ట్రాల్లో కార్మిక కర్షక ఐక్యతతో పది లక్షల మందితో జైల్ బరో నిర్వహించనున్నామని పేర్కొన్నారు. కార్పొరేట్ వ్యవసాయానికి వ్యతిరేకంగా సాగిన ఉద్యమాలలో 736 మంది రైతులు చనిపోయారని తెలిపారు. అమెరికా, న్యూజిలాండ్, యూరోపియన్ దేశాల నుండి పత్తి, సోయాబీన్ ఇతర పంటల దిగుమతులపై సుంకాలను తగ్గించారని దీని కారణంగా దేశంలో తీవ్రమైన సంక్షోభం ఏర్పడనుందని ఆవేదన వ్యక్తం చేశారు. న్యూజిలాండ్ నుండి పాలు దిగుమతి చేసుకోనున్నారని, అప్పుడు దేశంలోని రైతుల పరిస్థితి ఏంటి అని ఆయన ప్రశ్నించారు. కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న విధానాలకు వ్యతిరేకంగా రైతులు కార్మికులు కర్షకులు పోరాడాలని పిలుపునిచ్చారు.

# వర్షం కోసం మూడవ రోజు ముస్లిం సోదరులు ప్రత్యేక ఫాతెహాలు

**కౌతాళం 17:** మానవాళికి అత్యంత సన్నిహితమైన ఆహారం ఏదైనా ఉంది అంటే అది మంచినీళ్లు అని ఆఫీస్ సబ్ తెలిపారు. ముస్లిమ్స్ ఆధ్వర్యంలో శుక్రవారం మధ్యాహ్నం మూడవ రోజున వర్షం కోసం ప్రత్యేక ఫాతిహాలు ప్రార్థనలు జరిపారు. వారు మాట్లాడుతూ ఎల్ నీనో ప్రభావముల వర్షపాతం అతి తక్కువగా ఉండటంతో వేసిన పంటలు ఎండు ముఖం పెట్టడంతో రైతులు పెట్టిన పెట్టుబడులు కళ్ళముందే ఆవిరివుతుంటే. అనేక ఇబ్బందులకు గురవుతున్నారని మానవ మనుగడకు ఒక పూట అన్నం లేక పోయిన పర్వాలేదు మంచినీళ్లు ప్రతి అరగంటకు అందరికీ కావలసిందేనని మానవ సృష్టిలో చెట్టు. చీమ మూగజీవగలకు. సైతం నీరు ఎంతో అవసరమని తెలిపారు. సకాలంలో వర్షాలు బాగాపడి రైతుల ముఖాల్లో ఆనందం విల్లు



విరియాలని వారు పెట్టిన పెట్టుబడులు అధికంగా లాభాలు రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో జామియా మసిద్, నురాని,మసిద్,మదీనా మసీద్ ముస్లిం సోదరులు ఎక్కువ సంఖ్యలు ప్రత్యేక ఫాతిహాలు ప్రార్థనలు జరిపారు.

# హైడ్రోజన్ రైలును ప్రారంభించిన ప్రధాని మోదీ

మొదటిపేజీ తరువాయి...

వేస్తూ, పూర్తి స్వదేశీ పరిజ్ఞానంతో మన ఇంజినీర్లు ఈ మోడ్రన్ రైలును రూపొందించారు. స్టీమ్, డీజిల్, విద్యుత్ రైళ్ల తర్వాత భారత రైల్వే ప్రస్థానంలో ఇదొక మైలురాయిగా నిలిచింది.స్వచ్ఛ ఇంధన రవాణా రంగంలో భారతీయ రైల్వే చారిత్రక ముందడుగు వేసింది. దేశంలోనే తొలి హైడ్రోజన్ ఫ్యూయల్ సెల్ రైలును ప్రధాని నరేంద్ర మోదీ ఈరోజు హర్యానాలో జెండా ఊపి ప్రారంభించారు. పూర్తిగా స్వదేశీ పరిజ్ఞానంతో రూపుదిద్దుకున్న ఈ రైలు, తన ప్రయాణానికి అవసరమైన విద్యుత్‌ను హైడ్రోజన్‌ను ఉపయోగించి స్వయంగా ఉత్పత్తి చేసుకుంటుంది. కేవలం నీటి ఆవిరిని మాత్రమే విడుదల చేస్తూ పర్యావరణ పరిరక్షణకు పెద్దపీట వేస్తుంది.ఈ 10 కోచ్‌ల రైలు హర్యానాలోని జింద్, సోనిపట్ మధ్య 90 కిలోమీటర్ల దూరాన్ని కేవలం రెండు గంటల్లో పూర్తి చేస్తుంది. 3,200 హార్స్‌పవర్ సామర్థ్యంతో పనిచేసే ఈ రైలు, ప్రపంచంలోనే అత్యంత శక్తిమంతమైన హైడ్రోజన్ రైళ్లలో ఒకటిగా నిలిచింది. ఈ ఘనతతో హైడ్రోజన్ రైళ్లను నడుపుతున్న అతికొద్ది దేశాల సరసన భారత్ చేరింది.ఈ కార్యక్రమంతో పాటు హర్యానాలో రూ.12,470 కోట్లకు పైగా విలువైన పలు జాతీయ రహదారుల ప్రాజెక్టులను ప్రధాని మోదీ జాతికి అంకితం చేసి, మరికొన్నింటికి శంకుస్థాపన చేశారు. ఇందులో భాగంగా సుమారు రూ.9,680 కోట్ల వ్యయంతో నిర్మించిన 158 కిలోమీటర్ల పొడవైన ఢిల్లీ-అమృత్‌సర్-కత్రా ఎక్స్‌ప్రెస్‌వేను ప్రారంభించారు. ఈ గ్రీన్‌ఫీల్డ్ కారిడార్ వల్ల ఢిల్లీ-కత్రా ప్రయాణ సమయం 14 గంటల నుంచి 6 గంటలకు, ఢిల్లీ-అమృత్‌సర్ ప్రయాణ సమయం 8 నుంచి 4 గంటలకు తగ్గనుంది. ఇది వైష్ణోదేవి యాత్రికులకు, పర్యాటకులకు ఎంతో ప్రయోజనకరంగా ఉంటుంది.అదేవిధంగా అంబాలా-కాలా అంబ్, జింద్-గోహానా జాతీయ రహదారులను కూడా జాతికి అంకితం చేశారు. జింద్-గోహానా రహదారి వల్ల ప్రయాణ సమయం రెండు గంటల నుంచి 40 నిమిషాలకు తగ్గనుంది. హన్సీ-బరవాలా రహదారి విస్తరణ ప్రాజెక్టుకు శంకుస్థాపన చేశారు.కురుక్షేత్ర నగరంలో రైల్వే క్రాసింగ్‌ల వద్ద ట్రాఫిక్ సమస్యను శాశ్వతంగా పరిష్కరించేందుకు నిర్మించిన ఎలివేటెడ్ రైల్వే ట్రాక్‌ను కూడా ప్రధాని ప్రారంభించారు. ఇది రైలు, రోడ్డు రవాణా వ్యవస్థల సామర్థ్యాన్ని పెంచుతుంది.రాష్ట్ర ఆరోగ్య వ్యవస్థను బలోపేతం చేసే దిశగా భివానీలోని పండిట్ నేకీ రామ్ శర్మ ప్రభుత్వ వైద్య కళాశాల, నార్నౌల్‌లోని మహర్షి చ్యవన్ మెడికల్ కాలేజీ, రావు తులారామ్ ఆసుపత్రిని జాతికి అంకితం చేశారు. ఈ సంస్థల ద్వారా హర్యానాలో వైద్య విద్య, ఆరోగ్య సేవలు మరింత అందుబాటులోకి రానున్నాయి.వీటితో పాటు సిక్కు గురువుల చరిత్ర, వారి త్యాగాలు, దేశ సంస్కృతికి వారు అందించిన సేవలను ఆధునిక టెక్నాలజీతో ప్రదర్శించేందుకు కురుక్షేత్రలో నిర్మించనున్న సిక్కు మ్యూజియానికి ప్రధాని శంకుస్థాపన చేశారు. ఈ ప్రాజెక్టులన్నీ హర్యానా సమగ్రాభివృద్ధికి దోహదం చేస్తాయని ప్రభుత్వం పేర్కొంది.

హైడ్రోజన్ రైలు ప్రత్యేకతలు ఇవే..

హైడ్రోజన్ రైలు సాధారణ విద్యుత్ రైళ్లలా కాకుండా, తన శక్తిని తానే స్వయంగా ఉత్పత్తి చేసుకుంటుంది. ఇందులోని 1,200 కిలోవాట్ల సామర్థ్యం గల ప్రొటాన్ ఎక్స్‌ఛేంజ్ మెంబ్రేన్ ఫ్యూయెల్ సెల్ ప్లాంట్‌లో హైడ్రోజన్, ఆక్సిజన్ల మధ్య రసాయన చర్య జరిగి విద్యుత్ ఉత్పత్తి అవుతుంది. ఈ విద్యుత్ 3,200 హెచ్‌పీ ప్రొపల్షన్ వ్యవస్థ ద్వారా మోటార్లకు అంది, రైలు గంటకు దాదాపు 75 కిలోమీటర్ల వేగంతో ప్రయాణించేలా చేస్తుంది. ఇంధన దహనచర్య లేకపోవడం వల్ల హైడ్రోజన్ రైలు నుంచి కేవలం నీటి ఆవిరి, వేడి మాత్రమే వెలువడుతాయి. హానికారక కర్బన ఉద్గారాలు, శబ్ద కాలుష్యం లేని పర్యావరణహిత ప్రయాణం వీలవుతుంది.ఈ రైలులో అత్యున్నత రక్షణ ప్రమాణాలతో కూడిన పలు అంచెల భద్రతా వ్యవస్థను ఏర్పాటు చేశారు. హైడ్రోజన్ లీకేజీలు, వేడి లేదా మంటలను క్షణాల్లో గుర్తించి అప్రమత్తం చేసే ఆటోమేటిక్ షట్‌ఆఫ్ వ్యవస్థను సెటప్ చేశారు. నిరంతర వెంటిలేషన్ సౌకర్యం వల్ల ఒకవేళ లీకేజీ జరిగినా గ్యాస్ గాల్లో కలిసిపోతుంది. లోకోపైలట్ కేబిన్‌ను సైతం ప్రత్యేకంగా డిజైన్ చేసి, అన్ని భద్రతా అంశాలను పర్యవేక్షించేలా ఇందులో స్క్రీన్‌ను అమర్చి అన్ని జాగ్రత్త చర్యలు తీసుకున్నారు. ఈ రైలు నిర్వహణ కోసం జింద్‌లో ప్రత్యేకంగా హైడ్రోజన్ నిల్వ, డిస్పెన్సింగ్ కేంద్రాన్ని నిర్మించారు.తొలి దశలో ఈ హైడ్రోజన్ రైలు నార్త్ రైల్వే పరిధిలోని హర్యానాలోని జింద్-సోనిపత్ మధ్య 89 కిలోమీటర్ల మార్గంలో 12 స్టేషన్లలో హాల్ట్ ద్వారా ప్రయాణించనుంది. రానున్న రోజుల్లో కల్కా- షిమ్లా వంటి మార్గాల్లోనూ హైడ్రోజన్ రైళ్లను ప్రవేశపెట్టనున్నారు. ప్రపంచవ్యాప్తంగా జర్మనీ, చైనా వంటి దేశాల్లో 2 నుండి 4 కోచ్‌లతో మాత్రమే హైడ్రోజన్ రైళ్లు నడుస్తుండగా, భారత్ రికార్డు స్థాయిలో 10 కోచ్‌లతో, ఒకేసారి 2,600 మంది ప్రయాణించేలా రైలును తీసుకొచ్చారు.

# మద్దులపల్లిలో వైద్య శిబిరం

**జయశంకర్ భూపాలపల్లి.17:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలం మద్దులపల్లి గ్రామపంచాయతీ పరిధిలో శుక్రవారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ ఎల్పుల సరిత ముఖ్య అతిథిగా హాజరై శిబిరాన్ని పరిశీలించారు.శిబిరంలో గ్రామస్తులకు వైద్యులు ఆరోగ్య పరీక్షలు నిర్వహించి, అవసరమైన వారికి ఉచితంగా మందులను పంపిణీ చేశారు. సీజనల్ వ్యాధులు ప్రబలుతున్న నేపథ్యంలో వ్యక్తిగత పరిశుభ్రత పాటించడం, దోమల నివారణ చర్యలు తీసుకోవడం, జ్వరం లేదా ఇతర అనారోగ్య లక్షణాలు కనిపిస్తే వెంటనే వైద్యులను సంప్రదించాలని సర్పంచ్ సరిత గ్రామస్తులకు సూచించారు.ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది,



ఎ ఎన్ ఎం విజయ,ఆశా వర్కర్ స్వరూప, అంగన్‌వాడీ టీచర్ శ్రీకళ, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# రీ సర్వేను పకడ్బందీగా పూర్తి చేయాలి:

## జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా

**కరీంనగర్ 17:** తిమ్మాపూర్ మండలం కొత్తపల్లి గ్రామంలో నాన్ కెడస్ట్రాల్ రీసర్వే పనులను శుక్రవారం జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా మొదట పరిశీలించారు. తర్వాత చిగురుమామిడి మండలం ఉల్లంపల్లి గ్రామంలో ఎంజాయ్ మెంట్ రీ సర్వే పనులను క్షేత్రస్థాయిలో పర్యవేక్షించారు. రీ సర్వే ప్రక్రియను ప్రణాళికాబద్ధంగా, పకడ్బందీగా చేపట్టి నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని రెవెన్యూ అధికారులను ఆదేశించారు.ఈ సందర్భంగా కొత్తపల్లి , ఉల్లంపల్లి గ్రామాల్లో ఇప్పటివరకు ఎంత విస్తీర్ణంలో రీ సర్వే పూర్తయింది, ఇంకా ఎంత మేర చేపట్టాల్సి ఉంది, పనులు ఎన్ని రోజుల్లో పూర్తవుతాయనే వివరాలను రెవెన్యూ అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఆయా గ్రామాల్లో భూమి విస్తీర్ణం ఎంత ఉందని ఆరా తీశారు. సర్వే నంబర్ల వారీగా ఎలాంటి పొరపాట్లు లేకుండా ఖచ్చితత్వంతో రీ సర్వే నిర్వహించాలని కలెక్టర్ సూచించారు.భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా భూముల రీ సర్వే కార్యక్రమాన్ని చేపడుతోందని కలెక్టర్ తెలిపారు. ఈ రీసర్వేలో భాగంగా గ్రామ సరిహద్దులను నిర్ధారించి, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం, అత్యాధునిక సర్వే పరికరాల సహాయంతో వ్యవసాయ భూములను సర్వే చేయనున్నట్లు చెప్పారు. సర్వే పూర్తయిన అనంతరం భూ వివరాలను ప్రజలకు ప్రకటిస్తామని



పేర్కొన్నారు. గ్రామస్థులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పారదర్శకంగా రీ సర్వే ప్రక్రియను నిర్వహించాలని, ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాల మేరకు యుద్ధ ప్రాతిపదికన పనులను పూర్తి చేయాలని అధికారులకు ఆదేశించారు. మొదట గ్రామ బౌండరీ పై లైసెన్సుడ్ సర్వేయర్లు, మండల సర్వేలు కలిసి రీ సర్వే చేస్తారని. తర్వాత ఒక్కొక్క రైతు వారిగా రీ సర్వే నిర్వహిస్తారని తెలిపారు. కరీంనగర్ జిల్లాలో మొదటి విడతగా 70 గ్రామాల్లో రీ సర్వే చేపట్టాలని ప్రభుత్వం ఆదేశించిందని తెలిపారు. ప్రస్తుతం 7 గ్రామాల్లో ఎంజాయ్మెంట్ రీసర్వే కొనసాగుతుందని పేర్కొన్నారు.తిమ్మాపూర్ మండలం కొత్తపల్లి గ్రామంలో నాన్ కెడస్ట్రాల్ రీ సర్వే చేపడుతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ రెవెన్యూ శ్రీనివాస్ రెడ్డి, ఆర్డీఓ షర్మిల తహసీల్దారులు శ్రీనివాస్ రెడ్డి, కనకయ్య, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

R. HINDUSTAN
రిపబ్లిక్ హిందుస్థాన్

# ఎన్యుమరేషన్ ఫారాల డిజిటలైజేషన్ వేగవంతం చేయాలి

**జననినాదం,మంచిర్యాల ప్రతినిధిజూలై 17:** జిల్లాలో ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియలో భాగంగా ప్రజలకు అందించిన ఎన్యుమరేషన్ ఫారాల డిజిటలైజేషన్ ప్రక్రియను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శుక్రవారం జిల్లాలోని క్యాతనపల్లి మున్సిపాలిటీలోని 4వ వార్డులో మందమర్రి మండల తహసిల్దార్ సతీష్ కుమార్, డి.సి.సి. ప్రతినిధి రఘునాథ్ రెడ్డి లతో కలిసి, మందమర్రి మున్సిపాలిటీలోని 19వ వార్డులో మండల తహసిల్దార్ తో కలిసి ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్యుమరేషన్ ఫారాల డిజిటలైజ్ ప్రక్రియను భారత ఎన్నికల సంఘం ఆగస్టు 3వ వరకు పొడిగించిందని, జిల్లాలో ఎన్యుమరేషన్ ఫారాల డిజిటలైజేషన్ ప్రక్రియ త్వరగా పూర్తి చేసే విధంగా ప్రత్యేక చొరవ తీసుకోవాలని అధికారులకు సూచించారు. బూత్ స్థాయి అధికారులు ఓటర్లకు అందించిన ఎన్యుమరేషన్ ఫారాల సేకరణలో బూత్ స్థాయి ఏజెంట్లు అధికారులకు సహకరించాలని తెలిపారు. నింపిన ఫారాలలోని వివరాలను బూత్ స్థాయి అధికారులు ఎప్పటికప్పుడు బి.ఎల్.ఓ. యాప్ లో స్పష్టంగా నమోదు చేయాలని, అర్హత గల ఓటర్లు స్వయంగా ఆన్ లైన్ లో వివరాలు నమోదు చేయడంపై ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు. ఓటరు జాబితా సమగ్ర సవరణ కార్యక్రమంలో ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా చేపట్టాలని తెలిపారు. అనంతరం మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని సందర్శించి



కొనసాగుతున్న అదనపు గదులు, భోజనశాల నిర్మాణ పనులను పరిశీలించారు. విద్యార్థులకు సకల సదుపాయాలతో కూడిన నాణ్యమైన విద్య అందించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని, విద్యార్థులకు మధ్యాహ్న భోజనంలో మెనూ ప్రకారం పౌష్టిక ఆహారం, శుద్ధమైన త్రాగునీటిని అందించాలని తెలిపారు. వర్షాకాలం అయినందున అంటువ్యాధులు ప్రబలకుండా తీసుకోవలసిన జాగ్రత్తలపై విద్యార్థులకు వివరించాలని, భోజనానికి ముందు తప్పనిసరిగా చేతులు శుభ్రం చేసుకునేలా అవగాహన కల్పించాలని తెలిపారు. కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాలను ఇంటర్మీడియట్ కు ఆధునికరించడం జరిగిందని, విద్యార్థులకు అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పించి నాణ్యమైన విద్య అందించే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడీ కోసం గౌతంగూడ ఎదురుచూపులు

## 56 ఆదివాసీ కుటుంబాలకు సేవలందించేందుకు సర్వే పూర్తి

**సిర్పూర్(యు),లింగాపూర్ జూలై 17:** చోర్‌పల్లి గ్రామపంచాయతీ పరిధిలోని గౌతంగూడ గ్రామంలో అంగన్వాడీ కేంద్రం ఏర్పాటు దిశగా అధికారులు కీలక ముందడుగు వేశారు. గ్రామంలో 56 ఆదివాసీ కుటుంబాలు నివసిస్తుండగా, అంగన్వాడీ కేంద్రం లేక చిన్నారులు, గర్భిణీలు, బాలింతలు ప్రభుత్వ పోషకాహార, ఆరోగ్య సేవలకు దూరంగా ఉండాల్సి వస్తోంది. సమస్యను గుర్తించిన జిల్లా కలెక్టర్ రాజర్షి షా ఆదేశాల మేరకు శుక్రవారం ఐసీడీఎస్ సూపర్‌వైజర్ (జీ-1) ఆధ్వర్యంలో గ్రామంలోని కుటుంబాల సర్వేతో పాటు అంగన్వాడీ కేంద్రం ఏర్పాటుకు అనువైన స్థలాన్ని పరిశీలించారు. మంజూరు ప్రక్రియకు అవసరమైన వివరాలను సేకరించారు. అంగన్వాడీ కేంద్రం త్వరగా మంజూరైతే గ్రామంలోని చిన్నారులకు పోషకాహారం, ప్రాథమిక విద్య, గర్భిణీలు, బాలింతలకు ఆరోగ్య సేవలు గ్రామంలోనే అందుబాటులోకి వస్తాయని గ్రామస్థులు



ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి వీరబాబు, సర్పంచ్ మార్సకోలా అనసూయ జూగాదిరావు, ఉపసర్పంచ్ ఆత్రం నీలకంఠరావు, గ్రామ పటేల్, ప్రజాప్రతినిధులు, ఆశా కార్యకర్తలు, అంగన్వాడీ సిబ్బంది, గ్రామస్థులు పాల్గొన్నారు.

# ఎస్ ఐ ఆర్ సర్వేను విజయవంతం చేయాలి

## జైనూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ కుడ్మెత విశ్వనాథ్ రావు

**సిర్పూర్(యు), జూలై 17:** ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ఎస్ ఐ ఆర్ సర్వేను వంద శాతం విజయవంతం చేయాలని జైనూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ కుడ్మెత విశ్వనాథ్ రావు అధికారులకు, బీఎల్ఏలకు సూచించారు. శుక్రవారం సిర్పూర్ (యు) మండల కేంద్రంతో పాటు పుల్లారా, సీతాగొంది, పంగిడి, బాబ్జీపేట్, పవర్‌గూడ తదితర గిరిజన గ్రామాలు, గూడాల్లో విస్తృతంగా పర్యటించారు. బీఎల్ఏలతో కలిసి ఇంటింటికీ వెళ్లి సర్వే నిర్వహణ తీరును పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్ ఐ ఆర్ సర్వే గ్రామీణ ప్రజల వివరాలను సమగ్రంగా నమోదు చేసే కీలక ప్రక్రియన్నారు. ప్రతి అర్హుడి వివరాలు నమోదు అయ్యేలా అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. ప్రజలు ఎలాంటి అపోహలకు తావివ్వకుండా సరైన సమాచారాన్ని అందించి సర్వే విజయవంతానికి సహకరించాలని కోరారు.



ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు ఆత్రం శంకర్‌రావు, జిల్లా నాయకుడు పెందూర్ ప్రకాష్, సర్పంచులు ఆత్రం మీరాబాయి, జాలీమ్ షా, వేడమ్మ జంగుబాయి, కోట్నాక్ బాపూజీ, పెందూర్ మాధవరావు, మెస్రం భూపతి, వెడమ్మ దత్త, సేడమకి నాగోరావు, వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు, మండల నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

**రోంపల్లి వైద్యురాలు డా. పల్లవి**
**మంగిలో వైద్య శిబిరం..**
**జ్వరాల నివారణపై అవగాహన**

**తిర్యాణి 17:** వర్షాకాలంలో సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని రోంపల్లి వైద్యురాలు డా. పల్లవి అన్నారు. రోంపల్లి పీహెచ్‌సీ పరిధిలోని మంగి గ్రామంలో శుక్రవారం నిర్వహించిన వైద్య శిబిరంలో గ్రామస్తులకు సాధారణ వైద్య సేవలు అందించడంతో పాటు ఎన్‌సీడీ (నాన్ కమ్యూనికేబుల్ డిసీజెస్) స్క్రీనింగ్ నిర్వహించారు. గర్భిణీలకు ఏఎన్‌సీ పరీక్షలు నిర్వహించి అవసరమైన వైద్య సలహాలు అందించారు. వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని గ్రామంలో రాపిడ్ ఫీవర్ సర్వే చేపట్టారు. డ్రైడే కార్యక్రమం నిర్వహించి సీజనల్ వ్యాధులు, వాటి నివారణ చర్యలు, వ్యక్తిగత పరిశు



భ్రత, పరిసరాల శుభ్రత, దోమల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై గ్రామస్తులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పీహెచ్‌సీ సూపర్వైజర్ కాంతలీల, ఎంఎల్‌హెచ్‌పీ అనూష, ఏఎన్ఎంలు లలిత, సుశీల, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# నీట్ లో జైనూర్ విద్యార్థిని ప్రతిభ...

**సిర్పూర్(యు),జైనూర్ జూలై 17:** జైనూర్ మండల కేంద్రానికి చెందిన సుమయ్య ఫాతిమా అను విద్యార్థిని ఇటీవల జరిగిన నీట్ పరీక్షల్లో అత్యధిక మార్కులు సాధించి సత్త చాటింది. ఒకటవ తరగతి నుండి ఏడవ తరగతి వరకు జైనూర్ మండల కేంద్రంలోనీ కేరళ గ్రామర్ పాఠశాలలో విద్యాభ్యాసం చేసిన సుమయ్య ఫాతిమా పదవ తరగతి వరకు అదిలాబాదులోని ఓ ప్రైవేట్ పాఠశాలలో, ఇంటర్మీడియట్ చైతన్య జూనియర్ కళాశాలలో పూర్తి చేసి, నీట్ 2026 పరీక్ష రాసింది. అందులోనూ మంచి మార్కులు వచ్చే అవకాశాలు ఉండగా పేపర్ లీక్ కారణంగా దేశవ్యాప్తంగా నీట్ 2026 ను కేంద్ర ప్రభుత్వం రద్దు చేసి జూన్ 21న రీనీట్ పరీక్ష నిర్వహించింది. నీట్ పరీక్ష ఫలితాలు గురువారం రాత్రి విడుదల కాగా ఈ పరీక్షలో సుమయ్య ఫాతిమా 451 మార్కులు సాధించింది. వెనుకబడిన మారుమూల మండలమైన జైనూర్ నుండి నీటిలో అత్యధిక మార్కులు సాధించడం పట్ల సుమయ్య ఫాతిమా తో పాటు కుటుంబీకులను అభినందనలు తెలియజేశారు.



# ఎస్సీ, ఎస్టీ హక్కుల అమలుకు అధికారుల సమన్వయం అవసరం

## అట్రాసిటీ కేసుల్లో వేగవంతమైన విచారణకు ఆదేశం

## రాష్ట్ర ఎస్సీ, ఎస్టీల కమిషన్ బక్కి వెంకటయ్య

**ఆసిఫాబాద్‌జిల్లా ప్రతినిధి జూలై 17:** జిల్లాలో షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగల సంక్షేమానికి రాజ్యాంగం కల్పించిన హక్కులు పూర్తి స్థాయిలో అమలయ్యేలా అన్ని శాఖల అధికారులు సమిష్టిగా పనిచేయాలని రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య సూచించారు. శుక్రవారం కలెక్టర్ కార్యాలయం లో ఏర్పాటు చేసిన సమీక్ష సమావేశంలో కలెక్టర్ కె.హరిత, ఎస్పీ నితికా పంత్, ఎమ్మెల్యే కోవ లక్ష్మితో కలిసి ఆయన వివిధ అంశాలపై సమీక్ష నిర్వహించారు. జిల్లాలో ఎస్టీల జనాభా 1,33,627, ఎస్సీల జనాభా 81,596 ఉందని పేర్కొన్న చైర్మన్, వారికి సంక్షేమ పథకాలు పూర్తిస్థాయిలో అందేలా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రభుత్వ పాఠశాలలు, ఆశ్రమ పాఠశాలలు, గురుకులాల్లో విద్యార్థులకు మెనూ ప్రకారం పోషకాహారం, పాఠ్యపుస్తకాలు, యూనిఫాంలు అందించాలని, పదో తరగతి ఉత్తీర్ణత శాతం పెరిగేలా నాణ్యమైన విద్య అందించాలన్నారు. ఎస్సీ, ఎస్టీ గ్రామాలకు రహదారులు, తాగునీటి వంటి మౌలిక వసతులు కల్పించేందుకు అటవీ శాఖ అనుమతులను వేగవంతం చేయాలని సూచించారు. అట్రాసిటీ కేసులను త్వరగా విచారించి నిందితులకు శిక్షపడేలా చర్యలు తీసుకోవడంతో పాటు బాధితులకు పరిహారం సకాలంలో అందించాలని ఆదేశించారు.





అవుట్‌సోర్సింగ్ నియామకాల్లో ఎస్సీ, ఎస్టీలకు ప్రాధాన్యం ఇవ్వాలని, ఉపాధి హామీ పథకంలో అర్హులైన కుటుంబాలకు 100 రోజుల ఉపాధి కల్పించాలని చెప్పారు. ప్రతి నెల 30న నిర్వహించే పౌర హక్కుల దినోత్సవానికి తహసీల్దార్లు, ఎస్ఐలు తప్పనిసరిగా హాజరై ఎస్సీ, ఎస్టీ చట్టాలపై అవగాహన కల్పించాలని సూచించారు. రెవెన్యూ--అటవీ శాఖల మధ్య భూవివాదాలను ఉమ్మడి సర్వే ద్వారా పరిష్కరించాలని, మున్సిపాలిటీలలో పారిశుధ్య కార్మికులకు పీఎఫ్, బీమా సౌకర్యాలు కల్పించాలని తెలిపారు. జిల్లా కలెక్టర్ కె.హరిత మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీలకు అందాల్సిన సంక్షేమ పథకాలు పూర్తిస్థాయిలో చేరేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. గిరిజన గ్రామాల్లో రహదారులు, పాఠశాలలు, కమ్యూనిటీ హాళ్లు, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలకు అవసరమైన అటవీ అనుమతులు త్వరగా లభించేలా ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తామన్నారు. ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్ నిధులు ఆయా ప్రాంతాల్లోనే వినియోగించేలా చర్యలు తీసుకోవడంతో పాటు గిరిజనేతరులు సాగు చేస్తున్న పోడు భూముల సమస్య పరిష్కారానికి కృషి చేస్తామని పేర్కొన్నారు. సమావేశంలో అదనపు కలెక్టర్ ఎం. డేవిడ్, జిల్లా అటవీ అధికారి బాలమణి, కమిషన్ సభ్యులు రేణిగుంట్ల ప్రవీణ్, రాంబాబు నాయక్, కుసుం నీలాదేవి, జిల్లా రెవెన్యూ అధికారి దాసరి వేణు, డీఎస్పీలు అశోక్, వహీదుద్దీన్, జిల్లా అధికారులు, విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# ప్రీ, ప్రైమరీ పాఠశాలల్లో విద్యార్థుల చేరికకు చర్యలు

## కలెక్టర్ కె. హరిత ఆదేశం

**ఆసిఫాబాద్‌జిల్లా ప్రతినిధి జూలై 17:** ఇటీవల ప్రారంభించిన ప్రీ ప్రైమరీ పాఠశాలల్లో 100% విద్యార్థుల సంఖ్యను పెంచడం లక్ష్యంగా కృషి చేయాలని కలెక్టర్ హరిత అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయంలో జిల్లా విద్యాశాఖ అధికారి సచ్చిదానంద తో కలిసి మండల విద్యాశాఖ అధికారులు, పంచాయతీరాజ్, ఆర్డబ్ల్యూఎస్ ఇంజనీరింగ్ అధికారులతో ఏర్పాటు చేసిన సమీక్ష సమావేశంలో ఆమె మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాలల్లో తరగతి గదుల మరమ్మతులు, అదనపు గదుల నిర్మాణం, క్రీడా మైదానాల అభివృద్ధి, క్రీడా పరికరాల కొనుగోలు పనులను ఆలస్యం చేయకుండా పూర్తి చేయాలని సూచించారు. ప్రతి పాఠశాలలో ఇంకుడు గుంతల నిర్మాణం చేపట్టాలని, యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ గురుకుల పాఠశాల భవనాల నిర్మాణ పనులను వేగవంతం చేయాలని ఆదేశించారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల చేరికలు పెంచి ప్రభుత్వ విద్యాసంస్థలను మరింత బలోపేతం చేయాలని, డ్రాప్‌అవుట్ విద్యార్థులను తిరిగి ఆన్‌లైన్‌లో నమోదు చేసి విద్యలోకి తీసుకురావాలని సూచించారు. కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాలు, ఆదర్శ పాఠశాలల్లో ఖాళీగా ఉన్న సీట్లను వెంటనే భర్తీ చేయాలని తెలిపారు. ఉపాధ్యాయుల ఎఫ్‌ఆర్‌ఎస్ హాజరు శాతం తక్కువగా నమోదవుతున్న నేపథ్యంలో కారణాలను పరిశీలించాలని అధికారులను ఆదేశించారు. పాఠశాలల్లో మధ్యాహ్న భోజనాన్ని నాణ్యతతో, పోషక విలువలు కలిగిన ఆహారంగా విద్యార్థులకు



అందేలా చర్యలు తీసుకోవాలని చెప్పారు. మండల విద్యాధికారులు తమ పరిధిలోని ప్రతి పాఠశాలను నిరంతరం పర్యవేక్షించాలని, ప్రస్తుతం 53 శాతంగా ఉన్న అపార్ (ఞ్రాూ=), 90 శాతంగా ఉన్న ఆధార్ అనుసంధానాన్ని మరింత పెంచాలని సూచించారు. యూ-డైస్ పోర్టల్‌లో పాఠశాలల వివరాలను సకాలంలో నమోదు చేయాలని ఆదేశించారు. జిల్లాలోని 118 ప్రీ-ప్రైమరీ పాఠశాలల్లో వంద శాతం విద్యార్థుల చేరిక లక్ష్యంగా పనిచేయాలని, ప్రతి విద్యార్థికి నాణ్యమైన బోధన అందేలా విద్యాశాఖ అధికారులు నిరంతర పర్యవేక్షణ చేపట్టాలని కలెక్టర్ స్పష్టం చేశారు.
సమావేశంలో మండల విద్యాధికారులు, పంచాయతీరాజ్, ఈడబ్ల్యూఐడీసీ ఇంజనీరింగ్ అధికారులు, విద్యాశాఖ సిబ్బంది పాల్గొన్నారు

# ఓటు హక్కు పరిరక్షణకు బీఎల్ఏలు కృషి చేయాలి

## కెరమెరిలో డీసీసీ అధ్యక్షురాలు ఆత్రం సుగుణక్క

**ఆసిఫాబాద్,కెరమెరి జూలై 17:** రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును అర్హులైన ప్రతి పౌరుడు వినియోగించుకునేలా కాంగ్రెస్ పార్టీ బీఎల్ఏలు అప్రమత్తంగా పనిచేయాలని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు ఆత్రం సుగుణక్క అన్నారు. శుక్రవారం కెరమెరి మండలంలోని లెండిగూడ, భోలపాటర్, నారాయణగూడ, అంతపూర్, గౌరి, గౌరి ఎస్సీ కాలనీ గ్రామాల్లో పర్యటించి ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా బీఎల్ఏలు, పార్టీ నాయకులతో సమావేశమై సవరణ కార్యక్రమం పురోగతిపై ఆరా తీశారు. అర్హులైన ఓటర్ల పేర్లు జాబితా నుంచి తొలగిపోకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, ఓటు హక్కు కలిగిన ప్రతి ఒక్కరి పేరు ఓటరు జాబితాలో నమోదు అయ్యేలా కృషి చేయాలని సూచించారు. ప్రజలకు ఎదురయ్యే సమస్యలను వెంటనే పరిష్కరించేందుకు



పార్టీ శ్రేణులు అందుబాటులో ఉండాలని తెలిపారు. ఓటు హక్కు పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని ఆమె పేర్కొన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు సుజాయిత్ ఖాన్, బాపురావు, నాగేష్ బీఎల్ఏలు, కార్యకర్తలు పాల్గొన్నారు

# అస్తిత్వం!!

అమ్మాయివి అనే స్లోగన్
అలవాటు అయినా
మంత్రం అదే మనని గాయం
అరుపులు,కన్నీళ్లు,
తెల్లటి దుస్తులపై
ఎర్రగా చిందిన గౌరవం
అదే నా అస్తిత్వం!
దయలేని మృగాడి కంటఎలా
పడ్డావే అమ్మాయి
నీ అరుపులకు చెవిటి సమాజం
నీ కన్నీళ్లకు గుడ్డి లోకం
నీ గౌరవానికి క్రూర చేతులు
మనిషి రూపంలోని మృగాలు
ప్రతి హెడ్‌లైన్
ఒకే వార్తకీచకుల
వికృత మనస్తత్వాల
వివరణనే అమ్మాయి
పదం రోజు వినబడే
సుప్రభాతం
నాకైతే కాలరాత్రి సంగీతం..
ఈ రక్తపు చరిత్రే
ఎన్నాళ్లు ఇంకా
అమ్మాయి పుట్టుకే




నేరమని వినాలి ఏమో?
భయానికి కాదు,
స్వేచ్ఛకి పర్యాయపదం
"అమ్మాయి" అనే పదం.

**ఆంధ్ర హర్షిత రెడ్డి**
**చిల్లవారిపల్లి**
**సత్య సాయి జిల్లా**
**ఫోన్:6303794126**

# విధులకు గైర్హాజరు .. హాజరు రిజిస్టర్లో మాత్రం సంతకాలు ..!

## ప్రభుత్వ జిల్లా ఆస్పత్రిలో వైద్యుల నిర్లక్ష్యంపై రోగుల ఆవేదన




**ఆసిఫాబాద్‌జిల్లా ప్రతినిధి జూలై 17:** జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జిల్లా ఆస్పత్రిలో వైద్యుల విధుల నిర్వహణపై మరోసారి విమర్శలు వ్యక్తమవుతున్నాయి. విధులకు సమయానికి హాజరుకాకుండానే ముందస్తుగా హాజరు రిజిస్టర్లో సంతకాలు చేస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. వైద్యుల నిర్లక్ష్యం కారణంగా ప్రభుత్వ ఆస్పత్రికి వచ్చే రోగులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇటీవల కలెక్టర్ తనిఖీల అనంతరం పర్యవేక్షణ అధికారి డా. ప్రవీణ్‌పై చర్యలు తీసుకున్నప్పటికీ ఆస్పత్రిలో పరిస్థితుల్లో ఆశించిన మార్పు కనిపించడం లేదని స్థానికులు పేర్కొంటున్నారు. రోజూ వందల సంఖ్యలో రోగులు చికిత్స కోసం ప్రభుత్వ ఆస్పత్రికి వస్తుండగా, పలువురు వైద్యులు అందుబాటులో లేకపోవడం వల్ల సకాలంలో వైద్యం అందడం లేదని ఆరోపిస్తున్నారు. దీంతో ప్రభుత్వ ఆస్పత్రిపై ఆశలు పెట్టుకుని వచ్చిన రోగులు చివరకు ప్రైవేటు ఆస్పత్రులను ఆశ్రయించాల్సిన పరిస్థితి ఏర్పడుతోందని బాధితులు చెబుతున్నారు. ప్రభుత్వ వైద్య సేవలను ప్రజలకు సమర్థవంతంగా అందించేలా అధికారులు పటిష్ఠ చర్యలు తీసుకోవాలని వారు కోరుతున్నారు. విధుల్లో నిర్లక్ష్యం ప్రదర్శిస్తున్న వైద్యులపై సమగ్ర విచారణ జరిపి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

# ఈ నెల 31లోగా ఈ- కె వై సి పూర్తి చేసుకోవాలి

## జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి. రాములు



**,మంచిర్యాల ప్రతినిధిజూలై 17:** జాతీయ ఆహార భద్రతా చట్టం పరిధిలో జిల్లాలోని రేషన్ కార్డు దారులందరూ ఈ నెల 31వ తేదీలోగా తప్పనిసరిగా ఈ- కె వై సి ప్రక్రియను పూర్తి చేసుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి.రాములు తెలిపారు. శుక్రవారం జిల్లాలోని సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని అదనపు కలెక్టర్ ఛాంబర్ లో పౌర సరఫరాల శాఖ జిల్లా మేనేజర్ శ్రీకళ తో కలిసి మండల రేషన్ షాప్ డీలర్ల సంఘం ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) మాట్లాడుతూ రేషన్ కార్డులలోని లబ్ధిదారుల వివరాల పారదర్శకతను నిర్ధారించడం, నకిలీ లబ్ధిదారులను గుర్తించి నివారించడం, అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ రాయితీ ప్రయోజనాలు నిరంతరాయంగా అందేలా చేయడం లక్ష్యంగా ప్రభుత్వం ఈ- కె వై సి ప్రక్రియను తప్పనిసరి చేసిందని తెలిపారు. జిల్లాలో ఇంకా గణనీయమైన సంఖ్యలో లబ్ధిదారులు ఈ- కె వై సి పూర్తి చేయలేదని, మండల స్థాయిలో ప్రత్యేక కార్యాచరణ చేపట్టి జిల్లాలో 100 శాతం ఈ- కె వై సి పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. రేషన్ కార్డులో నమోదైన ప్రతి కుటుంబ సభ్యుడు స్వయంగా సంబంధిత రేషన్ దుకాణానికి/ సమీపంలోని ఏదైనా రేషన్ దుకాణానికి వెళ్లి ఈ- పోస్ యంత్రం ద్వారా వేలిముద్రలు నమోదు చేసి ఈ- కె వై సి పూర్తి చేసుకునేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. గడువులోపు ఈ- కె వై సి పూర్తి చేయని లబ్ధిదారులు భవిష్యత్తులో రేషన్ పంపిణీ సమయంలో ఇబ్బందులు ఎదుర్కొనే అవకాశం ఉన్నందున, జిల్లాలోని రేషన్ కార్డు దారులందరూ వెంటనే తమ ఈ- కె వై సి నమోదు పూర్తి చేసుకొని ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలను నిరంతరాయంగా పొందాలని తెలిపారు. ఈ సమావేశంలో పౌరసరఫరాల శాఖ అధికారులు, మండల రేషన్ షాప్ డీలర్ల సంఘం ప్రతినిధులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## బంధువు పరారే కక్షకు కారణం.. యువకుడి హత్య కేసు ఛేదన

# ఇద్దరు అన్నదమ్ముల అరెస్ట్ -- కత్తి, బైక్, రక్తపు దుస్తులు స్వాధీనం




**రెబ్బెన/ ఆసిఫాబాద్‌జిల్లా ప్రతినిధి జూలై 17:** జిల్లాలోని రెబ్బెన పోలీస్ స్టేషన్ పరిధిలో నారాయణపూర్ గ్రామ శివారులో జరిగిన యువకుడి హత్య కేసును పోలీసులు మూడు రోజుల్లోనే ఛేదించారు. హత్యకు పాల్పడిన ఇద్దరు అన్నదమ్ములను అరెస్ట్ చేసి శుక్రవారం రిమాండ్‌కు తరలించారు. రెబ్బెన సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ఎం. సంజయ్ తెలిపిన వివరాల ప్రకారం.. జూలై 15న వేమునూరి స్వామిని హత్య చేశారని అతని భార్య వేమునూరి దేవల ఫిర్యాదు చేయడంతో ఎస్సై వెంకటకృష్ణ కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. దర్యాప్తులో భాగంగా, మృతుడి బంధువైన వైష్ణవి కుటుంబ సభ్యుల అనుమతి లేకుండా ఇంటి నుంచి వెళ్లిపోవడానికి వేమునూరి స్వామే కారణమని భావించిన ఇస్గాం మండలం రాసపల్లి గ్రామానికి చెందిన ఇరుగురాల వెంకటేష్, అతని అన్న ఇరుగురాల తిరుపతి ప్రతీకారంతో హత్యకు పథకం రచించినట్లు తేలింది. జూలై 14 అర్ధరాత్రి సమయంలో నారాయణపూర్ గ్రామానికి వెళ్లిన నిందితులు, వేమునూరి స్వామిని ఇంటి బయటకు పిలిచి మోటార్‌సైకిల్‌పై గ్రామ శివారుకు తీసుకెళ్లారు. అక్కడ కత్తితో విచక్షణారహితంగా దాడి చేసి హత్య చేసినట్లు పోలీసులు వెల్లడించారు. నేరం అనంతరం ఉపయోగించిన కత్తిని సంఘటన స్థలం సమీపంలో పడవేయడంతో పాటు, రక్తపు మరకలున్న దుస్తులు, మొబైల్ ఫోన్లను వాగులో పడేసి ఆధారాలను నశింపజేయడానికి యత్నించినట్లు విచారణలో బయటపడింది. అనంతరం ఇద్దరూ పరారయ్యారు. పరారీలో ఉన్న నిందితులు శుక్రవారం కాగజ్‌నగర్ క్రాస్‌రోడ్ వద్ద పోలీసులు నిర్వహిస్తున్న వాహనాల తనిఖీలో అనుమానాస్పదంగా కనిపించగా, పోలీసులు ఆపేందుకు ప్రయత్నించడంతో తప్పించుకునేందుకు యత్నించారు. వెంటాడి అదుపులోకి తీసుకుని విచారించగా హత్య చేసినట్లు అంగీకరించినట్లు పోలీసులు తెలిపారు. నిందితుల నుంచి హత్యకు ఉపయోగించిన బజాజ్ పల్సర్ మోటార్‌సైకిల్, రక్తపు మరకలున్న దుస్తులు, ఇతర కీలక ఆధారాలను స్వాధీనం చేసుకున్నారు. వాహనంపై ఉన్న రక్తపు మరకలను క్లూస్ బృందం సేకరించగా, నిందితులు చూపిన ప్రదేశం నుంచి హత్యకు ఉపయోగించిన కత్తిని కూడా స్వాధీనం చేసుకున్నారు. దర్యాప్తు పూర్తి చేసిన సీఐ ఎం. సంజయ్ ఆధ్వర్యంలో రెబ్బెన పోలీసులు నిందితులు ఇరుగురాల వెంకటేష్, ఇరుగురాల తిరుపతిలను అరెస్ట్ చేసి న్యాయస్థానంలో హాజరుపరచగా, కోర్టు రిమాండ్ విధించింది. పోలీసులు వేగంగా కేసును ఛేదించిన తీరుపై జిల్లా పోలీసు అధికారులు అభినందించారు.

# జిల్లాలో నీటి సరఫరాకు అంతరాయం కలగొద్దు

## జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ.



**జయశంకర్ భూపాలపల్లి.జూలై 17:** జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో మంచినీటి సరఫరాకు ఎలాంటి అంతరాయం కలగకుండా అధికారులు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఆదేశించారు. జిల్లా కలెక్టర్ కార్యాలయంలో శుక్రవారం మంచినీటి సరఫరా, వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణం, ఫామ్ పాండ్స్, ఎస్సీ, ఎస్టీ ఆవాసాలలో సిమెంట్ డ్రైన్లు, సీసీ రోడ్ల నిర్మాణం, అలాగే 99 రోజుల ప్రణాళికలో వచ్చిన ఫిర్యాదుల పరిష్కారం తదితర అంశాలపై మిషన్ భగీరథ, మున్సిపల్, పంచాయతీరాజ్ అధికారులతో కలెక్టర్ ఉన్నత సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మండలాల వారీగా ఉన్న నీటి సమస్యలపై ఎంపీడీఓలు, మిషన్ భగీరథ ఇంజినీర్లను అడిగి తెలుసుకున్నారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఎక్కడైనా నీటి సమస్య తలెత్తితే తక్షణమే స్పందించి పరిష్కారం చూపాలని అధికారులను ఆదేశించారు. శాశ్వత పరిష్కారం లభించే వరకు ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా ప్రజలకు నీటి సరఫరా జరిగేలా చూడాలన్నారు. నీటి వృథా నివారణ పైప్‌లైన్ లీకేజీలను, వాల్వ్ లీకేజీలను వెంటనే గుర్తించి మరమ్మతులు చేపట్టాలని, మంచినీటి ట్యాంకులను క్రమం తప్పకుండా బ్లీచింగ్‌తో శుభ్రం చేయాలని ఆదేశించారు. భూగర్భ జలాల పెంపు బోర్ వెల్స్ దగ్గర వీబీజీ రాంజీ పథకం ద్వారా రీ-ప్లాట్‌ఫామ్స్ నిర్మించి, వృథా నీరు తిరిగి భూమిలోకి వెళ్లేలా (రీఛార్జ్) చర్యలు తీసుకోవాలని తెలిపారు. వ్యక్తిగత మరుగుదొడ్లుస్వచ్ఛ భారత్ మిషన్ ద్వారా మరుగుదొడ్లు లేని ప్రతి ఇంటికీ వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణం చేపట్టేలా అధికారులు చర్యలు వేగవంతం చేయాలని తెలిపారు. ఫిర్యాదుల పరిష్కారం 99 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా వచ్చిన ప్రజల దరఖాస్తులు, ఫిర్యాదులను వ పరిష్కరించాలని తెలిపారు. ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం నిరంతరం కొనసాగాలని తెలిపారు. ఉపాధి - వ్యవసాయం రైతులు తమ పొలాల్లో ఫామ్ పాండ్స్ (పంట కుంటలు) నిర్మించుకునేలా ప్రోత్సహించాలని, అలాగే వీబీజీ రాంజీ పథకం ద్వారా కూరగాయల సాగు కోసం పందిళ్ల నిర్మాణాలు చేపట్టాలని సూచించారు. ఇందిరమ్మ ఇళ్లుసొంత ఇల్లు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేసేందుకు గాను ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు క్షేత్రస్థాయి సర్వేను త్వరితగతిన పూర్తి చేయాలని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థలు అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, ఇంట్రా ఈఈ సురేందర్, మున్సిపల్ కమిషనర్ ఉదయ్ కుమార్, అన్ని మండలాల ఎంపిడిఓలు మిషన్ భగీరథ ఇంజినీర్లు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్.సి., ఎస్.టి. ల సంక్షేమంపై ప్రత్యేక దృష్టి

## రాష్ట్ర ఎస్.సి., ఎస్.టి. కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య



**మంచిర్యాల ప్రతినిధిజూలై 17:** జిల్లాలో షెడ్యూల్డ్ కులములు, షెడ్యూల్డ్ తెగలకు చెందిన ప్రజల సంక్షేమంపై ప్రత్యేక దృష్టి సారించడం జరుగుతుందని రాష్ట్ర ఎస్.సి., ఎస్.టి. కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య అన్నారు. శుక్రవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, డి.సి.పి. ఎ.భాస్కర్, జిల్లా అటవీ అధికారి రాహుల్ కిషన్ జాదవ్, అదనపు కలెక్టర్లు పి.చంద్రయ్య, వి.రాములు, బెల్లంపల్లి సబ్ కలెక్టర్ మనోజ్, జిల్లా రెవెన్యూ అధికారి మోతిరామ్, కమిషన్ సభ్యులు రేణికుంట్ల ప్రవీణ్, కుస్రం నీలాదేవి, రాంబాబు నాయక్, కొంకటి లక్ష్మీనారాయణ, జిల్ల శంకర్, మంచిర్యాల రాజస్వ మండల అధికారి శ్రీనివాస్ రావు, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ విలాయత్ అలీ లతో కలిసి ఎస్.సి., ఎస్.టి. లకు సంక్షేమ పథకాల అమలు, అట్రాసిటీ కేసులు, భూ సమస్యలు, ఆశ్రమ పాఠశాలలు, ఆర్.ఓ.ఎఫ్.ఆర్. చట్టం, ఎస్.సి., ఎస్.టి. గ్రామాలలో మౌలిక వసతుల కల్పనపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర కమిషన్ చైర్మన్ మాట్లాడుతూ షెడ్యూల్డ్ కులములు, షెడ్యూల్ తెగల వారికి రాజ్యాంగం కల్పించిన చట్టాలను పకడ్బందీగా అమలు చేస్తూ వారి సంక్షేమ, అభివృద్ధికి సమిష్టిగా కృషి చేయాలని తెలిపారు. జిల్లాలో 56 వేల 969 మంది షెడ్యూల్డ్ తెగలు, 1 లక్ష 99 వేల 493 మంది షెడ్యూల్డ్ కులముల వారు ఉన్నారని, రాజ్యాంగం కల్పించిన హక్కుల ప్రకారం సంక్షేమ పథకాలు వర్తించే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలలో చదివే విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, నోట్ పుస్తకాలు, ఏకరూప దుస్తులు, దుప్పట్లు, బంకర్ బెడ్స్ సమకూర్చడం జరుగుతుందని, వసతి గృహాలు, గురుకులాలలో చదివే విద్యార్థులకు మెనూ ప్రకారం పోషక విలువలతో కూడిన భోజనం అందించడం జరుగుతుందని, సి.సి. కెమెరాలు ఏర్పాటు చేసి నిరంతరం పర్యవేక్షించడం జరుగుతుందని తెలిపారు. 2011 జనాభా లెక్కల ప్రకారం ఎస్.సి., ఎస్.టి. సబ్ ప్లాన్ క్రింద నిధుల కేటాయింపు జరుగుతుందని, మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో జాబ్ కార్డు కలిగిన ప్రతి ఎస్.సి., ఎస్.టి. లకు పని కల్పించడం జరుగుతుందని తెలిపారు. ఎస్.సి., ఎస్.టి. స్వయం సహాయక సంఘాలకు బ్యాంకు లింకేజీ ద్వారా 20 లక్షల రుణ సదుపాయం కల్పించడం జరుగుతుందని, అంగన్వాడి, గ్రామపంచాయతీ, మహిళా సమాఖ్య భవనాల నిర్మాణం చేపట్టడం జరిగిందని తెలిపారు. మంచిర్యాల జిల్లాలో జిల్లా విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సమావేశాలు, పౌర హక్కుల దినోత్సవ కార్యక్రమాలను సమర్ధవంతంగా నిర్వహించడం అభినందనీయమని, తద్వారా కేసులు తగ్గుముఖం పట్టడం సంతోషంగా ఉందని తెలిపారు. 1 వేయి కంటే ఎక్కువగా కేసులు నమోదు అయిన జిల్లాలలో ప్రత్యేక న్యాయస్థానం ఏర్పాటుకు ప్రతిపాదించడం జరిగిందని, మంచిర్యాల జిల్లాలో ఏర్పాటు చేసే విధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఆర్.ఓ.ఎఫ్.ఆర్. చట్టం ప్రకారం గ్రామాలలో సభలు నిర్వహించి అర్హులైన గిరిజనులు, గిరిజనేతరులకు నిబంధనలకు లోబడి పట్టాలు జారీ చేసే విధంగా రెవెన్యూ, అటవీ, పోలీస్ శాఖల అధికారులు సమన్వయంతో సర్వే చేయాలని తెలిపారు. భూ సమస్యల పరిష్కారంలో రెవెన్యూ, పోలీస్ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని, ప్రభుత్వ ఉద్యోగుల పదోన్నతి లో రోస్టర్ పద్ధతిని సమర్థవంతంగా అమలు చేయాలని తెలిపారు. జిల్లాలో బెల్ట్ షాపులపై ఆబ్కారీ మద్య నిషేధ శాఖ ఆధ్వర్యంలో కఠిన చర్యలు చేపట్టాలని తెలిపారు. మున్సిపాలిటీలలో ఎస్.సి., ఎస్.టి. పొరుగు సేవల ఉద్యోగులు, సిబ్బందికి సకాలంలో వేతనాలు చెల్లించాలని, పి.ఎఫ్. అమలు, భీమా సౌకర్యాన్ని కల్పించాలని తెలిపారు. షెడ్యూల్డ్ కులములు, తెగల ప్రజలు నివసిస్తున్న గ్రామాలకు రహదారి సౌకర్యం, త్రాగునీటిని అందించాలని, అట్రాసిటీ కేసులను త్వరగా విచారించి నిందితులకు శిక్షపడేలా చర్యలు తీసుకోవాలని, అట్రాసిటీ బాధితులకు త్వరగా పరిహారం అందించాలని తెలిపారు. జిల్లాలో అవుట్ సోర్సింగ్ ఏజెన్సీలలో షెడ్యూల్డ్ కులములు, షెడ్యూల్డ్ తెగలను ప్రోత్సహించాలని, ఉపాధి కల్పనలో ప్రాధాన్యత కల్పించాలని తెలిపారు. జిల్లాలోని బెస్ట్ అవైలబుల్ పాఠశాలలలో ఎస్.సి., ఎస్.టి. విద్యార్థుల ప్రవేశాల దృష్ట్యా పాఠశాలలకు చెల్లించవలసిన బకాయిలు, కులాంతర వివాహాల ప్రోత్సాహకాలు, విదేశీ విద్య ఉపకార వేతనాలు, ఇతర రంగాలకు సంబంధించిన అవసరాలకు అనుగుణంగా ప్రతిపాదనలు సిద్ధం చేసి అందించాలని తెలిపారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ షెడ్యూల్డ్ తెగలు, కులముల వారి అభివృద్ధి, సంక్షేమానికి చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సమావేశాలు క్రమం తప్పకుండా నిర్వహించడం జరుగుతుందని, అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్.సి., ఎస్.టి. విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు దమ్మ నారాయణ, చిలుక రాజనర్సు, దుర్గ మల్లయ్య, పెద్ది రాజన్న, పౌరసరఫరాల కమిటీ సభ్యులు జిల్లపల్లి వెంకటేష్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రకృతి వ్యవసాయంతో భూమి ఆరోగ్యం..

**ప్రత్యామ్నాయ పంటలతో రైతులకు భరోసా**

**ఎల్ నినో ప్రభావం నేపథ్యంలో తక్కువ నీటి అవసరమయ్యే పంటలు సాగు చేయాలని వ్యవసాయ అధికారుల సూచన**



**తాండూర్,జూలై 17:** తాండూర్ మండలం గోపాల్‌నగర్ గ్రామంలో రైతులకు ప్రకృతి వ్యవసాయం, సేంద్రియ సాగు విధానాలు మరియు ఎల్ నినో ప్రభావంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవసాయ అధికారి సుష్మా మాట్లాడుతూ, రైతులు సేంద్రియ వ్యవసాయం వైపు మళ్లడం ద్వారా భూమి సారవంతత పెరగడంతో పాటు పర్యావరణ పరిరక్షణకు కూడా దోహదపడుతుందని తెలిపారు. ఎల్ నినో ప్రభావం కారణంగా ఈ ఏడాది సాధారణం కంటే తక్కువ వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉన్నందున రైతులు వరి సాగును తగ్గించి, తక్కువ నీటితో సాగయ్యే పత్తి, కంది, పప్పుధాన్యాలు, నూనెగింజలు, చిరుధాన్యాల వంటి ప్రత్యామ్నాయ పంటలను సాగు చేయాలని సూచించారు. వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా పంటల ఎంపిక చేసుకోవడం ద్వారా నష్టాలను తగ్గించుకోవచ్చని వివరించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి రాకేష్, గ్రామ సర్పంచ్ నర్సయ్య, రైతులు పాల్గొని ప్రకృతి వ్యవసాయ పద్ధతులు, ప్రత్యామ్నాయ పంటల సాగుపై అవగాహన పొందారు.